

నంగునూరు : కోనాయపల్లిలో ఏకగ్రీవ తీర్మానపత్రం అందజేస్తున్న కుల సంఘాల నాయకులు



నారాయణరావుపేట : ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న లక్ష్మీదేవిపల్లి రెడ్డి సంఘం సభ్యులు

- అక్కెనపల్లి, కోనాయిపల్లి గ్రామాల్లో కుల సంఘాల ఏకగ్రీవ తీర్మానం
- లక్షన్నర మెజార్టీతో గెలిపిస్తాం

# మంత్రి హరీశ్‌రావుకే మా ఓటు

నంగునూరు, నవంబర్ 1 : అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓట్లన్నీ గంపగుత్తగా మంత్రి హరీశ్‌రావుకే వేస్తామని, తమ మద్దతు మంత్రికే అంటూ మండలంలోని అక్కెనపల్లి గ్రామ ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవ తీర్మానం చేసి మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమ, ఆయిల్‌పామ్ రాష్ట్ర వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డికి తీర్మాన పత్రం అందజేశారు. కోనాయపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దువ్వల మల్లయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని రెడ్డి, ముదిరాజ్, గౌడ, యాదవ, వడ్డెర, ఏకలవ్య, బెడ బుడగ జంగాలు, రజక, శాలివాహన కుల సంఘాల ఏకగ్రీవ తీర్మానం చేసి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయ రంగంలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ వచ్చేలా కృషిచేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**లక్షన్నర మెజార్టీ ఖాయం**

నారాయణరావుపేట, నవంబర్ 1 : మంత్రి హరీశ్‌రావును ఈసారి లక్షన్నర మెజార్టీతో గెలుపించుకుంటామని మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామ రెడ్డి సంఘం సభ్యులు తీర్మానించారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి గ్రామ రెడ్డి సంఘం సభ్యులు మంత్రి హరీశ్‌రావుకు మద్దతు ఏకగ్రీవ తీర్మానం చేసి సర్పంచ్ మంజులాశ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దండు స్వప్నాప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లేశ్, రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సక్రమంగా విధులు నిర్వహించాలి

-జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్



పొన్నాల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ శిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 1 : డబ్బు, మద్యం అక్రమంగా రవాణా జరగకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్‌పాటిల్ సూచించారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ మేరకు స్పెషల్ ఆఫీసర్ గులామ్ మోయినుద్దీన్‌తో మాట్లాడారు. స్పెషల్ ఆఫీసర్, పోలీస్ అధికారులు షిఫ్టుల వారీగా 24గంటలు, మూడు షిఫ్టుల్లో అప్రమత్తంగా ఉండి వాహనాలను తనిఖీ చేయాలన్నారు. శిబిరంలో కరెంట్ ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని, ఏజెన్సీలు సీసీ టీవీ కెమెరా ఏర్పాటు చేస్తారన్నారు.

## పోలీసుల తనిఖీలో పట్టుబడ్డ నగదు

సిద్దిపేట టౌన్, నవంబర్ 1 : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్నారు. సిద్దిపేట వన్‌టౌన్ సీఐ కృష్ణారెడ్డి నేతృత్వంలో బుధవారం కొత్త బస్టాండ్ బావీస్ ఖానా పుల్ వద్ద పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బక్రిచెప్యాలకు చెందిన బాలరాజు ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రూ.1,10,800 లక్షల నగదు, అదే గ్రామానికి చెందిన బాలయ్య వద్ద రూ.1.30లక్షల నగదును పట్టుకున్నామన్నారు. అనంతరం సీఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో అక్రమ డబ్బు సరఫరా, మద్యం పంపిణీని అరికట్టేందుకు చెక్‌పోస్టులు, నాకాబందీలతో సోదాలను పటిష్టంగా నిర్వహిస్తున్నామన్నారు.



చిన్నకోడూరు : మైలారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

## ధ్యానం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చిన్నకోడూరు, నవంబర్ 1 : ధ్యానం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గోనెపల్లి, పెద్దకోడూరు, గంగాపూర్, రామంచ, మైలారం, ఎల్లాయిపల్లి, అల్లీపూర్, కిష్టాపూర్ తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ.2203, సాధారణ రకానికి రూ.2183 మద్దతు ధర పొందాలని కోరారు. ఏపీఎం మహిపాల్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

**నారాయణరావుపేట మండలంలో..**

నారాయణరావుపేట, నవంబర్ 1 : మండలంలోని గుర్రాల గొంది, జక్కాపూర్, గోపులాపూర్, నారాయణరావుపేట, కోదండరావుపల్లి గ్రామాల్లో ఎంపీడీవో మురళీధర్‌శర్మ బుధవారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో రమణి, ఏపీఎం ధర్మసాగర్, సీసీ భాగ్యలక్ష్మి, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

### రైతుల సౌకర్యార్థమే కొనుగోలు కేంద్రాలు

నంగునూరు, నవంబర్ 1: రైతుల సౌకర్యార్థమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఏపీఎం ఆంజనేయులు, ఏవో గీత అన్నారు. మండలంలోని అంక్షాపూర్, ముండ్రాయి, పాలమాకుల, గట్లమల్యాల, ఖాతా గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సీసీలు, వీవోలు పాల్గొన్నారు.

### శ్రీపాద కార్య సిద్ధేశ్వరస్వామి విగ్రహాల ఊరేగింపు

నంగునూరు, నవంబర్ 1 : మండలంలోని రాంపూర్ దత్తక్షేత్రం నుంచి సిద్దిపేట పట్టణంలోని శ్రీపాద కార్యసిద్ధేశ్వర స్వామి దేవస్థానానికి గురువారం దత్తాత్రేయ స్వామి, దత్త పాదుకలు, స్పటిక లింగం విగ్రహాలను తరలిస్తున్నట్లు దత్తక్షేత్రం వ్యవస్థాపకుడు శ్రీపాదశర్మ తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామ శివారులో గల వాయుపురిలో నిర్మించిన శ్రీపాత కార్యసిద్ధేశ్వర స్వామి దేవాలయానికి తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా త్రీడీ సాంకేతిక పరిజ్ఞానంతో ఈ దేవాలయాన్ని నిర్మించినట్లు చర్విత మెడోస్ సీఎండీ జీడిపల్లి హరికృష్ణ తెలిపారు. నేడు రాంపూర్ దత్తక్షేత్రంలో విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




ఓవరాల్ ఛాంపియన్ షిప్‌గా నిలిచిన ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు

# యోగాతో మానసిక ప్రశాంతత

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి
- ముగిసిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలు

సిద్దిపేట కమాన్, నవంబర్ 1 : అనారోగ్యానికి దూరంగా ఉండడానికి, జీవితంలో, చదువుల్లో గెలవడానికి యోగా సాధన చక్కటి మార్గమని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట టీటీసీ భవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల ముగింపులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో విజేతలకు చాంపియన్ షిప్ ట్రోఫీలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక, శారీరక, ఆధ్యాత్మికతను వెలికి తీయడానికి యోగా అద్భుత సాధనమన్నారు. ఏ పనిచేసిన ఏకాగ్రతతో చేయాలని సూచించారు. బాల్యం నుంచి యోగా విద్యను అభ్యసించాలన్నారు. డీఆర్డీవో ప్రాజెక్టు డైరెక్టర్ జయదేవ్ మాట్లాడుతూ క్రమశిక్షణ, ఏకాగ్రతతో లక్ష్యాలను సాధించుకోవడం సులభమన్నారు. జిల్లా స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రామేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పాత పది జిల్లాల నుంచి యోగా క్రీడా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.

కార్యక్రమంలో పోటీల రాష్ట్ర పరిశీలకులు కమలాకర్, ఇమ్రాన్, టెక్నికల్ ఆఫీసర్ రవీందర్, డీవైఎఫ్ అధికారి నాగేందర్, రాష్ట్ర యోగా అధ్యయన పరిషత్ సభ్యుడు తోట సతీష్, శిక్షకురాలు సంధ్య, జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట అశోక్, నిర్వాహకులు వెంకటస్వామి, లక్ష్మణ్‌రావు, ఆస లక్ష్మణ్, ఉప్పలయ్య, భాస్కర్‌రెడ్డి, శుభకర్‌రెడ్డి, రాజ్‌కుమార్, సుజాత, సౌందర్య, సువర్ణలత, మాలతి, రజిత, శ్రీనివాసులు, వెం కటనర్సయ్య, ఏరువ అశోక్, రామ్‌నర్సయ్య, నవీన్, మురళీ, బాబు, రాజమోహన్‌గౌడ్, రఫత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓవరాల్ ఛాంపియన్ మెదక్

ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు 63 పాయింట్లతో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలువగా, కరీంనగర్ 34పాయింట్లతో రెండో స్థానం నిలిచింది. వరంగల్ 23పాయింట్ల మూడో స్థానం దక్కించుకున్నది. జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు.. బాలుర విభాగంలో అండర్-14 అవినాష్ (మహబూబ్‌నగర్), విష్ణుప్రసాద్ (కరీంనగర్), వినయ్ కుమార్ (మెదక్), అవినాష్ (మెదక్), మనీశ్ (ఆదిలాబాద్ ) యోగేశ్వర్ (మహబూబ్‌నగర్), సుమిత్ (ఆదిలాబాద్), అండర్-14 బాలికల విభాగంలో తేజస్వి (రంగారెడ్డి), సరస్వతీ (నిజామాబాద్) శ్రిగ్నిత (మెదక్), సింధుజ (నిజామాబాద్), ఉమామహేశ్వరి (ఆదిలాబాద్), తేజస్విరెడ్డి (రంగారెడ్డి), స్రవంతి (నిజామాబాద్), అండర్-17 బాలుర విభాగంలో రంజిత్ (కరీంనగర్), దీపక్ (మెదక్ ), హరికృష్ణ (వరంగల్), సుమంత్ సాహూ (రంగారెడ్డి), అక్షిత్ (కరీంనగర్), అభినవ నేతాజీ (వరంగల్), సందేశ్ (ఆదిలాబాద్), అండర్-17 బాలికల విభాగంలో నవ్య (రంగారెడ్డి), షణ్ముఖ ప్రియా (మెదక్), వెన్నెల (మెదక్), వైష్ణవి (వరంగల్), స్వాతి (మెదక్), లక్ష్మీప్రసన్న (వరంగల్), నిఖిత (మెదక్).

## హత్యా రాజకీయాలు తగవు



కొత్త ప్రభాకర్‌రెడ్డి భార్యను పరామర్శిస్తున్న టస్మా సభ్యులు

సిద్దిపేట, నవంబర్ 1 : హత్యా రాజకీయాలు సరికావని, దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని జిల్లా ట్రస్మా సభ్యులు వ్యతిరేకించారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ హత్యాయత్నానికి సహకరించిన వారిని ఎంతటి వారైనా శిక్ష పడేలా చేయాలని కోరారు. కొత్త ప్రభాకర్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను ట్రస్మా సభ్యులు పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి రాజు, ఈసీ మెంబర్ అశోక్ యాదవ్, మిరుదొడ్డి మండల అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి పరామర్శ

సిద్దిపేట, నవంబర్ 1 : పట్టణంలోని 41వ వార్డులో మంతూరి అంజయ్య మృతిచెందగా, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఆయన వెంట కౌన్సిలర్లు సాయన్నగారి సుందర్, అన్నగోని వినోద్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

BUSINESS OFFER

★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.